BHARATH SAMACHAR DIGITAL

9, ఏప్రిల్ 2024, మంగళవారం భారత్ సమాచార్

బోడి చదువులు.. బానిస బతుకులు



భారత్ సమాచార్, విద్య : బోడి చదువులు వేస్టు నీ బుర్రంతా బోన్ చేస్తా..అడి చూడు క్రికెటు టెండుల్కర్ అయ్యేటట్టు అంటూ.. మన చదువుల గురించి ఇరవై ఏళ్ల క్రితమే ఇలాంటి పాటలు రాశారు. (అంటే సచిన్ పది ఫెయిల్ అయినా గొప్పవాడు అయ్యిండు చదువుకు సంపాదనకు సంబంధం లేదు అని దాని అర్థం). అసలు చదువుకున్న వారి కంటే చాకలి వాళ్లే మేలు అని మన తాత ముత్తాల నుంచి ఈ నానుడిని మనం వింటూనే ఉన్నాం. ఇది అక్షరాల చదువుకున్న, చదువుకుంటున్న.. చదువుకోబోతున్న ఈ జనరేషన్ విద్యార్థులకు..నిరుద్యోగులకు కరెక్ట్‌గా సరిపోతుంది. ఎందుకంటే పీహెచ్‌డీలు పూర్తి చేసి ప్యూన్ పోస్టులకు పోటీపడుతుంటే నా దేశంలో చదువుకు ఉన్న విలువ ఏంటో స్పష్టంగా తెలుస్తుంది. అసలు చదువుకున్న చదువుకు చేస్తున్న ఉద్యోగానికి సంబంధం ఉండటం లేదు. ఎందుకంటే మనం ఎప్పుడో ఎవరో రాసిన చెదలు పట్టిన పనికిరాని థియరీలను కుదిరితే అర్థం చేసుకుంటున్నాం..కుదరకపోతే బట్టీపట్టి పరీక్షలు రాస్తున్నాం అంతే.

“అసలు వాటి వల్ల ఇసుమంత అయినా ఉపయోగం లేదని చదువులు చెప్తున్న లెక్చర్స్‌కు తెలుసూ. అయినా సరే వారి జీతం కోసం వాళ్ల ఉద్యోగ బాధ్యతను నిర్వర్తిస్తున్నారు. తీరా ఎంతో కష్టపడి కాలేజీ ఫీజులు కట్టి ల్యాబ్లు, సెమిస్టర్లు, మిడ్ ఎక్జామ్‌లు రాసి డిగ్రీ పట్టాతో బయటికి వస్తే తరువాత ఏం చేయాలో తెలియక..నాలుగేళ్లు చదివిన చదువు ఉపయోగపడకా ఏదైనా ఇంటర్వ్యూకి వెళ్తే ఒక్క ముక్క ఇంగ్లీష్ రాక..ఛీ..దీనమ్మ జీవితం నాలుగేళ్ల చదివినా కనీసం సెల్ఫ్ ఇంట్రడక్షన్ కూడా నేర్చుకోలేదు. కాదు కాదు వాళ్ల నేర్పలేదు. ఎంతసేపు చెదలు పట్టిన సెమ్ ఎక్జామ్‌లు, అర్థం కాని ల్యాబ్‌లు, అవసరంలేని రికార్డులు రాసిస్తు కాలం గడిపేసి కాలేజీ నుంచి పట్టా పుచ్చుకోని బయటికి వస్తే నాలుగేళ్ల క్రితం ఎలా ఉన్నాయో..ఆ తరువాత కూడా అంతే ఉన్నాం. అంతా Empty Mind”

ఇంటికాడ తల్లిదండ్రులు ఓ మావోడు సిటీలో చదువుతుండు..ఇరకదీస్తుండు వాడు గొప్పవాడు అవుతాడు అని తెగ సంబరపడిపోతుంటారు మన అమాయకపు తల్లిదండ్రులు. పాపం వాళ్లకి ఏం తెలుసు ఇవన్నీ కూడు పెట్టని చదువులు అని. వాళ్లు చదువుకోలేదు కాబట్టి చదువు విలువ తెలియకపోయినా.. చదివితే నీడపట్టున ఉండి ఏదో ఒక కొలువు చేసుకుంటాడు సుఖంగా ఉంటాడని అని వాళ్ల గట్టి నమ్మకం. దీని కోసం వాళ్లు కాయా కష్టం చేసి అవసరమైనవి అన్నీ అడకుండానే ఇస్తున్నారు. కానీ మన చదువులే అనవసరంగా మిగిలిపోతున్నాయి.

చెదలు పట్టిన చదువు..ఉపాధి లేక బతుకు బరువు

అసలు మన దేశంలో ఎడ్యూకేషన్ సిస్టం చాలా దరిద్రంగా ఉంది. మనం ఎప్పుడో రాసిన థియరీలను చదువుకుంటున్నాం. పరీక్షలు రాస్తున్నాం పేరుకి పాస్ అయ్యి పట్టాలు తీసుకుంటున్నాం అంతే. అసలు అప్ డేట్ వర్షన్ లేదు. అందుకే మనం ఏవైనా కొత్త కొత్త ఇన్ వెన్షన్లు చేయలేకపోతున్నాం. మన కంటే ముందే అమెరికా వాడో...జపాన్ వాడో..చైనా వాడో కొత్తవి కనిపెట్టేస్తున్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో ముందు వరుసల్లో ఉంటున్నారు. విద్యా, ఉద్యోగం, వైద్య రంగంలో వారిదే పై చేయి అవుతుంది. అంత ఎందుకు మనం ఎంబీబీఎస్ చేయాలన్నా..ఎంఎస్ చదవాలన్న ఫారన్ వెళ్తున్నాం. అంటే దీని అర్థం మన చదువులు బాగుండవనే కదా. ఎందుకంటే వాళ్లు ఎడ్యూకేషన్ ఎప్పటికి అప్పుడు స్మార్ట్ ఫోన్ లాగా అప్ డేట్ అవుతుంది. స్మార్ట్ ఫోన్ అంటే గుర్తువచ్చింది.. మన దేశంలో పీఎం నుండి పచారి కొట్టువాడి వరకు ఇతర దేశాల్లో తయారైన ఫోన్లే వాడుతున్నాం. ఎందుకంటే వాళ్లవి స్మార్ట్ చదువులు. అందుకే మనం ఇప్పటి వరకు కూడా ఇండియా నుంచి ఒక గొప్ప బ్రాండెడ్ స్మార్ట్ ఫోన్ తయారు చేయలేకపోయం..పోతున్నాం. వాళ్లు డబ్బా ఫోన్ నుంచి స్మార్ట్ ఫోన్ వరకు ఎలాంటి విప్లవాత్మక మార్పులు వచ్చాయో..వాళ్ల ఎడ్యూకేషన్ కూడా అలాగే అప్ డేట్ అవుతుంది. కానీ మనం ఇంకా డబ్బా ఫోన్ మాదిరి సిలబస్ చదువులే చదువుతున్నాం. **డిగ్రీ పట్టా తీసుకోని మార్కెట్లోకి అడుగుపెడితే పో..పో నువ్వు ఇంకా చాలా అప్ డేట్ అవ్వాలి నీ డబ్బా చదువులకు ఇక్కడ ఎప్పుడో కాలం చెల్లింది అని గేటు బయట నుంచే గెంటేస్తున్నారు.** చెదలు పట్టిన చదువులతో నేటి పోటీ ప్రపంచంలో పోటీపడలేక చదివిన చదువు ఉపయోగపడకా సరైన సమయంలో ఉద్యోగం రాక..వచ్చినా చదువుకు చేస్తున్న ఉద్యోగానికి సంబంధం లేకుండా బ్రతుకులను కొంత మంది భారంగా గడిపేస్తుంటే..మరి కొంత మంది అర్థాంతరంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దీనికి అంతటికి కారణం మన దేశంలో అప్ డేట్ లేని విద్యే.

“ అందుకే ఈ బోడి చదువులు వేస్టు..”

మరిన్ని ప్రత్యేక కథనాలు...

> మన దేశ చట్టాల్లో ఐదు ఆసక్తికరమైన అంశాలు...

© 2024 Bharath Samachar